# ఆదికాండము 2 వ అధ్యాయము

## ప్రధమ విశ్రాంతి దినము

1 ఆకాశమును భూమియు వాటిలోనున్న సమస్త సమూహమును సంపూర్తి చేయబడెను. 2 దేవుడు తాను చేసిన తన పని
యేడవదినములోగా సంపూర్తిచేసి, తాను చేసిన తన పనియంతటినుండి యేడవ దినమున విశ్రమించెను. 3కాబట్టి దేవుడు ఆ యేడవ
దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను; ఏలయనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు, సృజించినట్టియు తన పని అంతటినుండి
విశ్రమించెను. 4.దేవుడైన యెహోవా భూమిని ఆకాశమును చేసిన దినమందు భూమ్యాకాశములు సృజించబడినప్పుడు వాటి వాటి
ఉత్పత్తి క్రమము ఇదే. 5.అదివరకు పొలమందలియే పొదయు భూమిమీద నుండలేదు. పొలమందలి యే చెట్టును మొలవలేదు;
ఏలయనగా దేవుడైన యెహోవా భూమిమీద వాన కురిపించలేదు, నేలను సేద్యపరచుటకు నరుడులేడు; 6 అయితే ఆవిరి భూమినుండి
లేచి నేల అంతటిని తడిపెను. 7 దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును
ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.

**Genesis 2** ***The first sabbath.*** 2:1 Thus the heavens and the earth were finished, and all the host of them. 2:2 And on the seventh day God ended his work which he had made; and he rested on the seventh day from all his work which he had made. 2:3 And God blessed the seventh day, and sanctified it: because that in it he had rested from all his work which God created and made. 2:4 These *are* the generations of the heavens and of the earth when they were created, in the day that the LORD God made the earth and the heavens, 2:5 And every plant of the field before it was in the earth, and every herb of the field before it grew: for the LORD God had not caused it to rain upon the earth, and *there was* not a man to till the ground. 2:6 But there went up a mist from the earth, and watered the whole face of the ground. 2:7 And the LORD God formed man *of* the dust of the ground, and breathed into his nostrils the breath of life; and man became a living soul.

## ఏదెను వనము

8 దేవుడైన యెహోవా తూర్పున ఏదెనులో ఒక తోటవేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను. 9 మరియు దేవుడైన
యెహోవా చూపునకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును, ఆ తోటమధ్యను జీవవృక్షమును, మంచి
చెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేల నుండి మొలిపించెను. 10 మరియు ఆ తోటను తడుపుటకు ఏదెనులో నుండి ఒక నది బయలుదేరి
అక్కడనుండి చీలిపోయి నాలుగు శాఖలాయెను. 11 మొదటిదాని పేరు పీషోను; అది హవీలా దేశమంతటి చుట్టు పారుచున్నది; అక్కడ
బంగారమున్నది. 12ఆ దేశపు బంగారము శ్రేష్ఠమైనది; అక్కడ బోళమును గోమేధికములును దొరుకును. 13 రెండవ నది పేరు గీహోను;
అది కూషు దేశమంతటి చుట్టు పారుచున్నది. 14మూడవ నది పేరు హిద్దెకెలు; అది అష్షూరు తూర్పు వైపున పారుచున్నది. నాలుగవ నది
యూఫ్రటీసు. 15మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను సేద్య పరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను.
16మరియు దేవుడైన యెహోవా-ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; 17అయితే మంచి చెడ్డల
తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.

***The planting of the garden of Eden.*** 2:8 And the LORD God planted a garden eastward in Eden; and there he put the man whom he had formed. 2:9 And out of the ground made the LORD God to grow every tree that is pleasant to the sight, and good for food; the tree of life also in the midst of the garden, and the tree of knowledge of good and evil. 2:10 And a river went out of Eden to water the garden; and from thence it was parted, and became into four heads. 2:11 The name of the first *is* Pison: that *is* it which compasseth the whole land of Havilah, where *there is* gold; 2:12 And the gold of that land *is* good: there *is* bdellium and the onyx stone. 2:13 And the name of the second river *is* Gihon: the same *is* it that compasseth the whole land of Ethiopia. 2:14 And the name of the third river *is* Hiddekel: that *is* it which goeth toward the east of Assyria. And the fourth river *is* Euphrates. 2:15 And the LORD God took the man, and put him into the garden of Eden to dress it and to keep it. 2:16 And the LORD God commanded the man, saying, Of every tree of the garden thou mayest freely eat: 2:17 But of the tree of the knowledge of good and evil, thou shalt not eat of it: for in the day that thou eatest thereof thou shalt surely die.

## స్త్రీని నిర్మించిన విధానము

18 మరియు దేవుడైన యెహోవా–నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వాని
కొరకు చేయుదుననుకొనెను. 19 దేవుడైన యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశ పక్షిని నేలనుండి నిర్మంచి, ఆదాము వాటికి
ఏ పేరు పెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల ప్రతి దానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి
కలిగెను. 20 అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశ పక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను. అయినను
ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేకపోయెను. 21అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు
నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చి వేసెను. 22తరువాత దేవుడైన యెహోవా
తాను ఆదాము నుండి తీసిన ప్రక్క టెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొని వచ్చెను. 23 అప్పుడు ఆదాము
ఇట్లనెను– నా యెముకలలో ఒక యెముక, నా మాంసములో మాంసము. ఇది నరునిలోనుండి తీయబడెను గనుక నారి అనబడును.
24 కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు. 25 అప్పుడు
ఆదామును అతని భార్యయు వారిద్దరు దిగంబరులుగా నుండిరి; అయితే వారు సిగ్గు ఎరుగక యుండిరి.

***The making of woman and the Divine institution of marriage.*** 2:18 And the LORD God said, *It is*
not good that the man should be alone; I will make him an help meet for him. 2:19 And out of the ground the LORD God formed
every beast of the field, and every fowl of the air; and brought *them* unto Adam to see what he would call them: and whatsoever
Adam called every living creature, that *was* the name thereof. 2:20 And Adam gave names to all cattle, and to the fowl of the air,
and to every beast of the field; but for Adam there was not found an help meet for him. 2:21 And the LORD God caused a deep
sleep to fall upon Adam and he slept: and he took one of his ribs, and closed up the flesh instead thereof; 2:22 And the rib, which
the LORD God had taken from man, made he a woman, and brought her unto the man. 2:23 And Adam said, This *is* now bone of
my bones, and flesh of my flesh: she shall be called Woman, because she was taken out of Man. 2:24 Therefore shall a man leave
his father and his mother, and shall cleave unto his wife: and they shall be one flesh. 2:25 And they were both naked, the man and
his wife, and were not ashamed.